





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 328 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 16-03-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# మోగిన ఎన్నికల నగారా


**నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు**


- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక

న్యూఢిల్లీ

దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.

-మిగతా 2 లో








## నేను చనిపోలేదు..

- నేను బతికే ఉన్నాను అంటూ వీడియో రిలీజ్ చేసిన ఇజ్రాయల్ ప్రధాని నెతన్యాహు
- కేఫ్ లో కాఫీ తాగుతూ కనిపించిన నెతన్యాహు
- దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తానని వెల్లడి

న్యూఢీల్లీ

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఒకరిపై మరొకరు మిస్సైళ్ల వర్షం కురిపించుకుంటున్నారు. అయితే, 3 వారాలుగా యుద్ధం జరుగుతున్నా.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కనిపించకపోవడంతో ఆయన ఉనికిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇరాన్ జరిపిన దాడుల్లో నెతన్యాహు చనిపోయారనే ప్రచారం సోషల్ మీడియాలో ముమ్మరంగా జరిగింది. కొన్ని రోజులుగా నెతన్యాహు ఎక్కడా కనిపించకపోవడంతో అనుమానాలు మరింత పెరిగిపోయాయి. ఈ క్రమంలో నేను చనిపోలేదు అంటూ స్వయంగా నెతన్యాహు రిలీజ్ చేసిన వీడియో వైరల్ గా మారింది.ప్రధాని నెతన్యాహు చనిపోయారనే వార్తలను ఇజ్రాయెల్ ఖండించిన సంగతి తెలిసిందే. తాజాగా నెతన్యాహు ఒక వీడియో రిలీజ్ చేశారు. టెల్ అవీవ్‌లోని ఓ కేఫ్‌లో కాఫీ తాగుతూ ఆయన కనిపించారు. ఈ వీడియో ద్వారా తనపై వస్తున్న వదంతులను తిప్పికొట్టారు నెతన్యాహు. అంతేకాదు తాను కాఫీ కోసం చనిపోతాను అంటూ ఫన్నీగా రిప్లయ్ ఇచ్చారాయన. నెతన్యాహు చనిపోవడంతో ఇజ్రాయెల్ ఆయన ఏఐ వీడియో రిలీజ్ చేసిందని, అందులో చేతికి 6 వేళ్లు ఉన్నాయన్న ప్రచారం జరిగింది. దీనిపైనా నెతన్యాహు

-మిగతా 2 లో

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

- మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి :
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా

-మిగతా 2 లో

## నేటి నుంచి అసెంబ్లీ

- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- 20న రాష్ట్ర బడ్జెట్



హైదరాబాద్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శు క్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.

-మిగతా 2 లో



## తమిళనాట హీరో విజయ్‌కు బీజేపీ ఆఫర్?

- 80 సీట్లు.. ఉపముఖ్యమంత్రి పదవి!
- అదేమీ లేదంటున్న టీవీకే వర్గాలు
- అన్నాడీఎంకే నేత పళనిసామిదీ అదే మాట

చెన్నై,

అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్‌డీఏతో పొత్తు లేనేలేదని సినీ హీరో, టీవీకే అధినేత విజయ్ పదే పదే చెబుతున్నప్పటికీ.. బీజేపీ, టీవీకే మధ్య చర్చలు సాగుతున్నాయని.. అవి తుది అంకానికి చేరుకున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మొత్తం రాష్ట్ర అసెంబ్లీ స్థానాల సంఖ్య 234 కాగా.. టీవీకేకు 80 ఇస్తామని.. విజయ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని బీజేపీ ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ఆయన సీఎం పదవి కోరుతున్నారని, చర్చల్లో ఇదే కీలకంగా మారినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పాలక డీఎంకే నేతృత్వంలోని కూటమికి, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీఏకి మధ్య గట్టి పోటీ ఉందని.. ఓట్ల శాతంలో కాస్త తేడా వచ్చినా ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. విజయ్‌తో పొత్తుకు తెరవెనుక వివిధ మార్గాల్లో పనిచేస్తోందని అంటున్నాయి. ఈ వార్తలు విజయ్‌కు

-మిగతా 2 లో

## మరో జలసంధి మూసివేత?

- ఇరాన్‌కు మద్దతుగా యుద్ధంలోకి దిగేందుకు సిద్ధమవుతున్న హౌతీ గ్రూపు
- ట్రిగ్గర్‌పై వేళ్లు సిద్ధంగా ఉన్నాయని ప్రకటన
- 'బాబ్ ఎల్-మన్‌దెబ్' జలసంధిని దిగ్బంధించేందుకు యత్నించే అవకాశం

న్యూఢిల్లీ,

ఇప్పటికే హోర్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచ వాణిజ్యం తలకిందులవుతోంది. వాణిజ్య నౌకలు ఎక్కడివక్కడ నిలిచిపోవడంతో చాలా దేశాల్లో ఇంధన సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి తరుణంలో వాణిజ్యపరంగా మరో కీలక జలసంధి 'బాబ్ ఎల్-మన్‌దెబ్' మూసివేతకు రంగం సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం ఆందోళన కలిగిస్తోంది. అదే జరిగితే..

-మిగతా 2 లో





## క్రాస్ ఓటింగ్ చేస్తే రూ.5 కోట్లు!

- రాజ్యసభ ఎన్నికల కోసం బీజేపీ ప్రలోభాలు
- డీకే శివకుమార్ వెల్లడి

బెంగళూరు,

రాజ్యసభ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓటు వేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బెంగళూరులో ఉన్న ఒడిశా ఎమ్మెల్యేలకు రూ.5 కోట్ల చొప్పున ఇవ్వడానికి ప్రయత్నించారని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆరోపించారు.ఇది కచ్చితంగా బీజేపీ నిర్వహించిన ఆపరేషన్ లోటస్‌యేనని ఆయన విమర్శించారు. ఈ ఉదంతంలో లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. క్రాస్ ఓటింగ్ కోసం నేతలను ప్రలోభ పెట్టడానికే వచ్చామని వారు అంగీకరించారని డీకే వివరించారు.






## మద్యం కేసు'ను బదిలీ చేయడం కుదరదు

- కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ,

ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. మద్యం కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయడం కుదరదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఢిల్లీ మద్యం వ్యవహారానికి సంబంధించి సీబీఐ కేసులో

-మిగతా 2 లో




## సేవ్ తెలంగాణతో అసెంబ్లీకి!

- సభలో పోరుకు గులాబీ దళం సన్నద్ధం
- శాసనసభ, మండలిలో సర్కార్ తీరును ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు
- సాధ్యమైనంత వేగంగా సమావేశాలు ముగించాలనే ఆలోచనతో ప్రభుత్వం
- గోదావరి జలాలు, మూసీ, సింగరేణిపై చర్చకు పట్టుబట్టనున్న ప్రధాన ప్రతిపక్షం
- రైతు భరోసా, మహిళలకు 2,500, పింఛన్లపై నిలదీసేందుకు సమాయత్తం
- 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి
- 30 లోపు ద్రవ్యవినిమయ బిల్లు పాస్
- ఈసారీ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక డౌటే!

హైదరాబాద్,

ఆరు గ్యారెంటీలు, గోదావరి నదీ జలాల వివాదం, మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ ప్రాజెక్టు తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చకు పట్టుబట్టేందుకు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సిద్ధమవుతున్నది. అయితే, సాధ్యమైనంత తొందరగా అసెంబ్లీ సమావేశాలను ముగించాలన్న ఆలోచనతో అధికార పక్షం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తున్నది. గరిష్ఠంగా 10 పని దినాల్లోనే సభను ముగించాలని అధికార పక్షం నిర్ణయించినట్టు తెలిసింది. ఇందులోనే గవర్నర్ ప్రసంగం, ధన్యవాద తీర్మానం, రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, ద్రవ్యవినిమయ

-మిగతా 2 లో



## లైఫ్ సైన్సెస్ రంగంలో 300 కోట్ల పెట్టుబడులు

- ఈ ప్రాజెక్టుతో 250 మందికి ఉద్యోగాలు: శ్రీధర్ బాబు

హైదరాబాద్,

అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ లేబొరేటరీస్, స్థానిక కెమ్‌తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా లైఫ్ సైన్సెస్ రంగంలో అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్-4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు

-మిగతా 2 లో

## మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

**మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

- ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నాం
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నాం
- అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం
- ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి




హైదరాబాద్

సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్,

-మిగతా 2 లో

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

మొదటి తరువాయి



మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదృష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం. అలాంటి వారిని రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తానని ఆయన హెచ్చరించారు.

## నేటి నుంచి అసెంబ్లీ

మొదటి తరువాయి



అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు.

**నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి**

అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

## నేను చనిపోలేదు..

మొదటి తరువాయి

స్పందించారు. చేతులను చూపించి కౌంటర్ ఇచ్చారు. దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తానని నెతన్యాహు తేల్చి చెప్పారు.ఈ వీడియోలో నెతన్యాహు తన రెండు చేతులను పైకెత్తి కెమెరాకు తన వేళ్లను చూపిస్తారు. మీరు నా వేళ్లను లెక్కించాలనుకుంటున్నారా? ఇదిగోండి లెక్కించుకోండి అని అందులో అనడం ఉంది. ఈ వీడియోలో ఆయన ఇజ్రాయెల్ పౌరులకు సందేశం ఇచ్చారు. "బయటకు వెళ్లి స్వచ్ఛమైన గాలిని పీల్చుకోండి, కానీ రక్షిత స్థలంలో ఉండండి. మీ మద్దతు నాకు, ప్రభుత్వానికి, ఐడిఎఫ్‌కు, మొసాద్‌కు బలాన్ని ఇస్తుంది. నేను చేయలేని పనులను మేము చేస్తున్నాము. ఈరోజు కూడా ఇరాన్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాము. మీరు నన్ను ముందుకు సాగమని చెబుతున్నారా? మీరు కూడా ముందుకు సాగండి" అని నెతన్యాహు అన్నారు.ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం 16వ రోజుకు చేరుకుంది. ఈ తరుణంలో ఈ వీడియో బయటకు వచ్చింది. గత నెలలో అమెరికా, ఇజ్రాయెల్.. ఇరాన్‌పై సంయుక్త దాడులకు దిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించారు. ఖమేనీ మృతితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లో అమెరికా బేస్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. అటు ఇజ్రాయెల్ పైనా అటాక్స్ చేస్తోంది. ఇరాన్ ప్రతీకార దాడులతో మిడిల్ ఈస్ట్ లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## తమిళనాట హీరో విజయ్‌కు బీజేపీ ఆఫర్?

మొదటి తరువాయి

అత్యంత సన్నిహితులు, సలహాదారులుగా ఉన్నవారికి కూడా మింగుడుపడడం లేదు. ఇది కొత్త పార్టీ విశ్వసనీయతపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. స్వీయ ఇమేజ్‌తో రాజకీయ ప్రవేశం చేసిన విజయ్.. తమిళనాడు రాజకీయాల్లో తన పార్టీని ప్రత్యామ్నాయ శక్తిగా చూపిస్తున్నారని.. ఈ పరిస్థితుల్లో మరీ ఇంత త్వరగా ఎన్డీఏలో చేరితే.. ప్రతికూలత ఎదురుకావచ్చని వారు అంటున్నట్లు సమాచారం. మరోవైపు, విజయ్ పార్టీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిసామి మరోసారి స్పష్టంచేశారు.

## సేవ్ తెలంగాణతో అసెంబ్లీకి!..

మొదటి తరువాయి

బిల్లును ఆమోదించడం తదితర అంశాలను పూర్తిచేయాల్సి ఉంటుందిఈ నెల 20న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి, 29 లేదా 30వ తేదీల్లో ద్రవ్య వినిమయ బిల్లు పాస్ చేయించి, సభను వాయిదా వేసే విధంగా వ్యూహరచన చేసినట్టు తెలిసింది. ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా జాప్యం, సింగరేణి బొగ్గు గనుల అవినీతి, ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తుది తీర్పు, మూసీ కూల్చివేతలు తదితర అంశాలపై సభలో బీఆర్ఎస్ నిలదీసే అవకాశం ఉన్నదని, 'సేవ్ తెలంగాణ' నినాదంతో బీఆర్ఎస్ సభ్యులు సభలోకి వచ్చే అవకాశం ఉన్నదని ప్రభుత్వానికి ఉప్పందటంతో ముఖ్యమంత్రి, మంత్రివర్గం అప్రమత్తమైనట్టు తెలిసింది. మార్చి 30 వరకు సభను ముగించాలని నిర్ణయించినట్టు సమాచారం.

# మోగిన ఎన్నికల నగారా

మొదటి తరువాయి

అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు.

**ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదివీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా),




ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.

కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్

గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్

గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

## మద్యం కేసు'ను బదిలీ చేయడం కుదరదు

మొదటి తరువాయి

కేజ్రీవాల్, సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందిని నిర్దోషులుగా పేర్కొంటూ రౌస్ అవెన్యూ కోర్టు ఫిబ్రవరి 27న తీర్పునిచ్చింది. ఆ తీర్పును సీబీఐ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్ జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ట్రయల్ కోర్టు వ్యాఖ్యలపై జస్టిస్ శర్మ స్టే విధించారు. ఆ కేసు సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయాలని కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. "మార్చి 9న జస్టిస్ శర్మ ఎటువంటి బలమైన కారణాలు చూపకుండానే ట్రయల్ కోర్టు వ్యాఖ్యలపై స్టే విధించారు. ఈ కేసులో ఈడీ పార్టీ కానప్పటికీ పీఎంఎల్ఏ విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించడం అనుమానం కలిగిస్తోంది. గతంలో జస్టిస్ శర్మ ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ కేసులో న్యాయమూర్తికి ముందే ఏదో ఒక అభిప్రాయం ఉన్నట్లు అనుమానం కలుగుతోంది. కాబట్టి కేసును నిష్పక్షపాతంగా విచారించే మరో ధర్మాసనానికి మార్చండి" అని కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రస్తుత రోస్టర్ ప్రకారం ఈ పిటిషన్‌ను జస్టిస్ శర్మకే కేటాయించామని, విచారణ నుంచి తప్పుకోవాలా? లేదా? అనేది న్యాయమూర్తే నిర్ణయించుకోవాలని ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్రకుమార్ స్పష్టం చేశారు. దీనిపై కేజ్రీవాల్, సిసోడియాలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## మరో జలసంధి మూసివేత?

మొదటి తరువాయి

ఇది ప్రపంచ వాణిజ్యానికి విఘాతంగా మారవచ్చు! గత రెండు వారాలుగా జరుగుతున్న ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధంలో నిశ్శబ్దంగా ఉన్న యెమెన్ కేంద్రంగా పనిచేసే మిలిటెంట్ గ్రూపు 'హౌతీలు' కూడా కదన రంగంలోకి దూకేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హౌతీలు ఇరాన్ యుద్ధంపై తాజాగా కీలక ప్రకటన చేశారు. 'ట్రిగ్గర్‌పై వేళ్లు సిద్ధంగా ఉన్నాయి. పరిణామాలకు అనుగుణంగా అవసరమైతే ఏ క్షణంలోనైనా రంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నాం' అని స్పష్టం చేశారు. ఈ మేరకు హౌతీ నేత అబ్దుల్ మాలిక్ ప్రకటన చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇది బాబ్ ఎల్–మన్‌దెబ్ జలసంధి దిగ్బంధనానికి దారితీయవచ్చని హెచ్చరించింది.

# మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటి తరువాయి

హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయిూద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హాఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో 300 కోట్ల పెట్టుబడులు

మొదటి తరువాయి



లభిస్తాయని తెలిపారు. ఆదివారం సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సీఈవోలు పెట్టుబడులకు అంగీకరించారని చెప్పారు. "కేంబ్రిడ్జ్ ఐసోటోప్ లేబొరేటరీస్, కెమ్‌తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది" అని శ్రీధర్ బాబు వివరించారు.

# రాష్ట్రంలో బలపడుతున్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా




**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ) ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, రాష్ట్రంలో బలపడేందుకు కొన్ని రాజకీయ, కుల సంఘాలతో కలిసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆర్‌పిఐ పార్టీ ఏర్పడిందని, ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఇతర రాజకీయ పార్టీలు ప్రజలను ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నాయని, కానీ ఆర్‌పిఐ మాత్రం ప్రజల మధ్య ఉండి ప్రజల కోసమే పనిచేస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తామని, ప్రజల మద్దతు కోసం ప్రజల మధ్యే ఉండి పార్టీని బలపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉద్యమ సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి పార్టీ మరింత బలపడుతుందని, వారిని ఏకం చేసి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆర్‌పిఐ ముందుంటుందని కుతాడి శివరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, వరంగల్ ఇన్చార్జి ముత్యం అశోక్ రెడ్డి, జగిత్యాల ఇన్చార్జి మల్లేష్ గౌడ్, సిరిసిల్ల కోఆర్డినేటర్ గందే కొమురయ్య ముదిరాజ్, జే లలిత, కోండి పరమేష్, బెజ్జంకి సంపత్, తడికప్పుల వినోద్ కుమార్, రామస్వామి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాన్షిరామ్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతాం




**పెద్దపల్లి, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాదిగ శక్తి వ్యవస్థాక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ కాన్షిరామ్ ఆలోచనలకు అనుగుణంగా ప్రజల పక్షాన ముందుకు సాగుతామని తెలిపారు. మాదిగ శక్తి జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో కాన్షిరామ్ 92వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జండా కూడలిలో కాన్షిరామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను రాజ్యాధికార వైపు నడిపించడం ద్వారానే కాన్షిరామ్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. అనంతరం మాదిగ శక్తి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, తాడూరి శ్రీమాన్, కుక్క కనుకరాజ్, రామగిరి చంద్రమౌళి, బొడ్డుపల్లి రామ్మూర్తి, ఆర్నకొండ ఈశ్వర్, టాంక్ జై దేవ్ లడ్డు, పుల్లూరి మధు, కుక్క రవి, ఎం. పర్వతాలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



**జగిత్యాల, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు, 37వ వార్డు కౌన్సిలర్ కొక్కు గంగాధర్-అనిత ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లోకమాత ముత్యాల పోచమ్మ దేవాలయంలో ఉగాది పండుగ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజలకు, 37వ వార్డు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. హిందువులు అత్యంత వైభవంగా జరుపుకునే ఉగాది పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, తెలుగు నూతన సంవత్సరాది సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ఆముద రాజు సమన్వయం చేశారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసిన ఆటో జేఏసీ సంఘం



**హైదరాబాద్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే దస్తగిరి (చోటు) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు కలిసి పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిశారు. రేపు ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీలను నమ్మి 30 లక్షల ఆటో కుటుంబాలు కాంగ్రెస్‌కు ఓటు వేసి అధికారంలోకి తెచ్చాయని, కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఆ హామీలు నెరవేర్చలేదని జేఏసీ నాయకులు తెలిపారు. ప్రత్యేకంగా బడ్జెట్ సమావేశాల్లోనే ఆటోలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



**పెద్దపల్లి, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండల కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రజారోగ్య పరిరక్షణలో వారి కృషి అభినందనీయమని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్ రావు, ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పేర్క రాజేందర్, కలవేన సతీష్, సురంపల్లి అజయ్, తాటిపాముల స్వరూప నర్సయ్య, కనుకుంట్ల లక్ష్మీ మల్లయ్య, కారోబార్ శ్రీనివాస్, సిబ్బంది ఇజ్రాయిల్, కనకయ్య, రాజయ్య, కొమురయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్రాక్‌డౌన్లో భారీ సైబర్ క్రైమ్ ముఠా అరెస్ట్




**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ఆపరేషన్ క్రాక్‌డౌన్లో భాగంగా ఒక భారీ వ్యవస్థీకృత ముఠాను పట్టుకున్నారు. మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సృష్టించి సైబర్ మోసాలకు సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో సహా 12 మందిని అరెస్ట్ చేశారు. కరీంనగర్-×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా ఈ ముఠా ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు అమాయకుల పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిచి, పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను పైస్థాయి నేరగాళ్లకు విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈ ఖాతాల ద్వారా బాధితుల డబ్బును ఉపసంహరించుకునే వ్యవహారం జరిగిందని వెల్లడించారు. ప్రధాన నిర్వాహకుడు ముదుగంటి రాజేశ్వర్ రెడ్డి సహా 12 మంది అరెస్టు అయ్యారు. వీరి వద్ద నుండి బ్యాంక్ కిట్లు, పత్రాలు, సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పలు కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించారు. సమర్థవంతంగా పనిచేసి ఈ అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్, ఇతర పోలీసు సిబ్బందిని కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం, ఇతరుల కోసం అకౌంట్లు తెరవడం లేదా ఏటీఎం, సిమ్ కార్డులు అప్పగించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలు సైబర్ నేరాల్లో భాగస్వామ్యం అవుతాయని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## విద్యారంగానికి తీరని లోటు కాకతీయ మాజీ వీసీ లింగమూర్తి మృతి



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి ఆకస్మిక మరణం విద్యారంగానికి, ఆర్థికశాస్త్రానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లో అనారోగ్యంతో మృతి చెందిన లింగమూర్తి, వీసీగా ఉన్న సమయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, గ్రామీణ పేద బడుగు వర్గాలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చేలా సంస్కరణలు అమలు చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని కనకయ్య పేర్కొన్నారు. ఎకనామిక్స్ ఫోరం సలహాదారు డాక్టర్ కె. మురళి మాట్లాడుతూ లింగమూర్తి లేబర్ ఎకనామిక్స్‌లో గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టి.వి. స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి, బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# భూపతి కృష్ణమూర్తి శతజయంతి ఉత్సవాలు



**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ గాంధీగా ప్రసిద్ధి చెందిన భూపతి కృష్ణమూర్తి శత జయంతి ఉత్సవాలు ఆదివారం హైదరాబాద్ ముషీరాబాద్ లో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం మరియు ఆర్యవైశ్య విద్యావంతుల వేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మాజీ టీజీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన సభ ఏర్పాటు చేసి ఆర్యవైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా సమక్షంలో ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ను పూలమాల శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేశారు. వ్యాపార క్షేత్రంతో పాటు ప్రజాక్షేత్రంలో కూడా ఆర్యవైశ్యులు తమ ప్రభావాన్ని చూపించాలని వారు సూచించారు.

# ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరపాలక సంస్థ 54వ డివిజన్‌లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ ప్రముఖులు సుంచు శ్రీనివాస్ (డిష్), సుంచు అనిల్, జెల్లీ కోటేష్, సుంచు అరవింద్, సుంచు మల్లయ్య, సుంచు విద్యాసాగర్, వద్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి-వెంకటరమణ, కార్పొరేటర్ కల్లేపల్లి శారద, బాలరాజ్‌తో పాటు స్థానిక ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేసిన బీజేపీ శ్రేణులకు ధన్యవాదాలు



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేసిన బీజేపీ శ్రేణులకు పార్లమెంట్ కన్వీనర్, కరీంనగర్ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ధన్యవాదాలు తెలిపారు. మేయర్ పీఠం బీజేపీకి దక్కితే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లిస్తానని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. శనివారం జరిగిన అంజన్న ఆశీర్వాద యాత్రలో బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చా బాధ్యులు భారీ ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న మాట్లాడుతూ సనాతన ధర్మంలో ఉగాది క్యాలెండర్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మేయర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే. ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి సుంకిరెడ్డి అభినందన



**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని అదివారం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి, పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కరించాలని కృషి చేయాలని కోరారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం ఘాటు విమర్శలు




**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం, బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ నాయకులు ప్రజల సమస్యలను పక్కన పెట్టి దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, దేశ ప్రధాని నుంచి కరీంనగర్ ఎంపీ వరకు రాముడు, హనుమంతుడు పేర్లతోనే రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. కొండగట్టు యాత్రలో బండి సంజయ్ స్వార్థ రాజకీయాల కోసం దేవుడి పేరును వాడుకోవడం వల్లే తేనె తీగల దాడి జరిగిందని ఎద్దేవా చేశారు. అయోధ్యలో ప్రజల విరాళాలతో నిర్మించిన రామాలయం పై రాజకీయాలు చేసినందుకే మోడీని ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విజృంభించిందని, యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి ఉపాధి విషయంలో ప్రశ్నించకుండా చేయడానికి కేటీఆర్ వేలకోట్ల రూపాయల డ్రగ్స్ దందా నడిపారని ఆరోపించారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను పరిచయం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. కవితపై వచ్చిన సీబీఐ నోటీసుల వెనుక కేటీఆర్, హరీష్ రావుల కుట్రలే ఉన్నాయని, కుటుంబ సభ్యుల మధ్య గొడవలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తోందని, కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ మూర్ఖపు ఆరోపణలు చేస్తున్నారని గజ్జల కాంతం పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సముద్రాల అజయ్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి గొప్ప స్థాయిలో ఎదగాలి



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ద్వితీయ మహాసభ ఘనంగా జరిగింది. ప్రముఖ న్యాయవాది, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బీమా సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తాయని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతారని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అరవింద్, గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో విజయాలు సాధిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో 16 మందితో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కొన్ని తీర్మానాలను ఆమోదించారు. వాటిలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయడం, అదనంగా బాయ్స్ హాస్టల్ నిర్మించడం, సెంట్రల్ లైబ్రరీని 24 గంటలు తెరిచి ఉంచడం, లైబ్రరీలో మంచినీటి సదుపాయం కల్పించడం ఉన్నాయి. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజు, సాయి, దీపక్, మహేందర్, శివతో పాటు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మార్చి 16న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 16, సోమవారం ఉదయం 10 గంటలకు పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం వద్ద జరుగనుంది. పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూర్ రాజేందర్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ కరీంనగర్ చైర్మన్ ఉప్పల రామేశం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయి. అందరిని ఈ జయంతి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎస్సీ--ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి



**కరీంనగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కరీంనగర్‌లో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు వచ్చిన ఆయనకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య జిల్లాలో అమలు చేస్తున్న పథకాలపై వివరాలు అడిగి తెలుసుకుని, ఎస్సీ--ఎస్టీల అభివృద్ధి కోసం అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వొడితల ప్రణవ్




**హుజురాబాద్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసం చేస్తారని, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్ నివాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా, ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి కోసం ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని, కుట్టు మిషన్లు, సబ్సిడీ కింద ఎలక్ట్రిక్ బైక్‌లు అందజేస్తున్నదని తెలిపారు. రాబోయే రోజుల్లో మైనారిటీ సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగంపై ఆందోళన



**హుస్నాబాద్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల్లో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను విచ్చలవిడిగా వాడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. హోటల్ యజమానులు కమర్షియల్ సిలిండర్లకు బదులుగా గృహ సిలిండర్లను అక్రమంగా వాడుతూ ఒక్కో సిలిండర్‌ను రూ.1500--2000 వరకు తీసుకుని వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఈ విధంగా గృహ సిలిండర్లను వ్యాపారాల్లో వినియోగించడం వల్ల సాధారణ ప్రజలకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రజలు బుక్ చేసిన సిలిండర్లు సమయానికి అందకపోతున్నప్పటికీ వ్యాపారులకు మాత్రం సులభంగా అందుతున్నాయని పేర్కొన్నారు. హోటళ్ల ముందు బహిరంగంగా గృహ సిలిండర్లను వాడుతున్నప్పటికీ రెవెన్యూ, పోలీస్, పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.జిల్లా పౌరసరఫరాల అధికారికి ఫోన్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో పాటు కొంతమంది అధికారులు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. విధులను నిర్లక్ష్యం చేస్తున్న జిల్లా అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ జోక్యం చేసుకొని హోటల్ యజమానులపై దాడులు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శాఖ అందించిన టోల్ ఫ్రీ నంబర్లు పనిచేయడం లేదని వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**గోదావరిఖని, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎన్‌టిపిసి నుండి గోదావరిఖనికి వస్తున్న సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు.వెంటనే స్పందించిన ఆయన ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సహాయం చేసి, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ఎమ్మెల్యే తక్షణ స్పందన, మానవత్వంతో చేసిన సహాయం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే స్పందించిన ఆయనను స్థానికులు అభినందించారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్



**హుస్నాబాద్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాసంగి సీజన్‌లో మక్కజొన్న, వరి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు. కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి (పీవీ నరసింహారావు కాలనీ)లో ఒక రైతు మూడు ఎకరాల్లో వేసిన మక్కజొన్న పంట నీటి కొరత కారణంగా పూర్తిగా ఎండిపోయిందని, సుమారు ఒక లక్ష రూపాయల పెట్టుబడి నష్టపోయాడని వివరించారు. ఇలాంటి పరిస్థితులు నివారించాలంటే గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల పనులను తక్షణమే పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు.రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకంగా జోక్యం చేసుకోవాలని పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు.

# ఇబ్రహీంపట్నం--కల్వకుర్తి ఎమ్మెల్యేలను కలిసిన తపస్ రంగారెడ్డి బృందం





**హైదరాబాద్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయడంలో భాగంగా, ఈరోజు తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రతినిధులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గార్లను కలిసి వినతిపత్రాలు అందజేశారు.వినతిపత్రంలో పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల విడుదల, అలాగే సీపీఎస్ ను తొలగించి ఓపీఎస్ను అమలు చేయాలని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి, అవకాశం ఉంటే అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలను ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశిరావు, ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్, రాష్ట్ర బాధ్యులు మహేష్‌కుమార్, జిల్లా బాధ్యులు కాలే శ్రీశైలం, కరుణాకర్‌రెడ్డి, సరూర్‌నగర్ మండల అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కడ్తాల్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, తలకొండపల్లి ప్రధాన కార్యదర్శి చుక్క శ్రీనివాస్ గౌడ్, కందుకూరు మండల బాధ్యులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరిక



**నాగర్‌కర్నూల్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అనేక మంది గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీజినపల్లి మండలం బోరుసుగడ్డ తండా గ్రామ సర్పంచ్ కె. లలిత రవి నాయక్, ఉప సర్పంచ్ ఆర్. చావులి చందు, వార్డు సభ్యులు కేసరి, రాజు, జ్యోతి, అనూషతో పాటు గ్రామ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. గంగారం పెద్ద తండా గ్రామ సర్పంచ్ గోపాల్ నాయక్, వార్డు సభ్యులు బాధ్య నాయక్, కమ్లా నాయక్ కూడా పార్టీలో చేరారు.పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బుర్రి యాదవ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మడ్డి బాల్‌రాం గౌడ్, మేస్త్రి సంఘం నాయకులు వట్టెపు నాగయ్య, తిమాజీపేట మండలం హేమ్లా నాయక్ తండా గ్రామ సర్పంచ్ కేతావత్ కృష్ణ కుమార్, తాడూరు మండలం భల్లన్‌పల్లి గ్రామ సర్పంచ్ భారతమ్మ నరసింహా ఆధ్వర్యంలో అంబేద్కర్ యువసేన సంఘానికి చెందిన 50 మంది నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కొత్తగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ, "ప్రజల మద్దతుతో, నాయకుల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుంది. గ్రామీణాభివృద్ధికి ఇది కొత్త దిశగా మారుతుంది" అని పేర్కొన్నారు.

# ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**నల్లగొండ, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రధాన కార్యదర్శిగా గొట్టిపాటి కర్తయ్య, కోశాధికారిగా ఇమామ్ కరీం ఎన్నికయ్యారు. 2030 వరకు నాలుగేళ్ల పాటు ఈ కమిటీ బాధ్యతల్లో కొనసాగుతుందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కృషి చేస్తామని ఎమ్మెల్యేతెలిపారు.


# మాడాపూర్ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన



**లింగాల, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా లింగాల మండలం మాడాపూర్ గ్రామంలో 30 లక్షల రూపాయల వ్యయంతో కొత్త పాఠశాల భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే వంశీకృష్ణ స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులతో కలిసి ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ కొత్త స్కూల్ భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం






**వినోభా నగర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండితులు తిరుకల్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. చల్లా కృష్ణమూర్తి--ఇందిర దంపతులు అన్నప్రసాదానికి ద్రవ్య సహాయం అందించారు.400 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి పరవశంలో కళ్యాణాన్ని తిలకించి వేంకటేశ్వరస్వామి అనుగ్రహాన్ని పొందారు.తెలుగు కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం విని తీర్థప్రసాదాలు స్వీకరించాలని సూచించారు.

# ఆరుట్ల గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

-- పారిశుద్ధ్య కిట్ల పంపిణీ




**మంచాల, మార్చి 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పారిశుద్ధ్య కిట్లను అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ, ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, వార్డు సభ్యులు పున్నం రాము, లాలగారి మనెమ్మ, ప్రజాగళం భూపాల్ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఒంటిపూట బడులు



**హైదరాబాద్ మార్చ్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, తెలంగాణలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. పాఠశాలలు ముగిసిన తర్వాత మధ్యాహ్న భోజనం పెట్టి పిల్లలను ఇంటికి పంపించనున్నారు.

# పంచాయితీ కార్మికులకు సన్మానం



**కడ్తాల్, మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సత్కరించి కొత్త వస్త్రాలను బహుకరించి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమం లో సర్పంచు లక్ష్మీదేవి నరసింహగౌడ్, ఉప సర్పంచి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు నింగ్యారి యాదగిరి, బోల్గం శ్రీకాంత్, మర్ల యాదయ్య, అక్యారీ మైసమ్మ, అక్యారీ మహేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లికార్జున స్వామి మొక్కులు చెల్లించుకున్న ఎలిగేడు భక్తులు

**ఎలిగేడు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామిని ఆదివారం ఎలిగేడు మండలంలోని పలు గ్రామాల భక్తులు దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్నం, బోనం సమర్పించి, బంతిపూల మాలలు అర్పించారు. భక్తులు స్వామివారిని ప్రార్థిస్తూ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



ఓదెల మల్లికార్జున స్వామి మొక్కులు చెల్లించుకున్న ఎలిగేడు, దూళికట్ట భక్తులు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం..

బిడ్డను గొంతుకోసి చంపిన తల్లి



**యాదద్రి భువవగిరి జిల్లా మార్చ్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కన్నబిడ్డను ఓ తల్లి గొంతు కోసి హతమార్చిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలని భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో బెజ్జంగి రత్నకళ అనే మహిళ తన కూతురు కీర్తన రెడ్డి (14)గొంతు కోసి హత్య చేసింది. కొడుకు బెజ్జంగి అంశాంత్ రెడ్డి నీ కూడా కత్తితో గొంతు కోయడానికి ప్రయత్నించగా తప్పించుకుని కేకలు వేస్తూ పారిపోయాడు. అనంతరం తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించగా గమనించిన స్థానికులు హాస్పిటల్‌కు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలయాల్సి ఉంది.

# మేడ్చల్‌లో దారుణం..

గొంతు కోసి మహిళ దారుణ హత్య



**హైదరాబాద్ మార్చ్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలోని ఓ గదిలో దాదాపు 35 నుంచి 38 సంవత్సరాల వయస్సు గల మహిళ మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. హత్యకు గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# చిరస్మరణీయుడు వెంగళ హనుమయ్య

-నేడు ఆయన 100వ జయంతి



**ఎలిగేడు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు, జూలపల్లి మండలాల ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన మహానేత వెంగళ హనుమయ్య నేడు 100వ జయంతి సందర్భంగా ఘనంగా స్మరించబడుతున్నారు.స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఎన్నో ఉద్యమాలు చేసిన ఆయన, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు విశేష సేవలు అందించారు. ఎలిగేడు గ్రామ సర్పంచ్‌గా 32 సంవత్సరాలు, జూలపల్లి ఎంపీపీగా 5 సంవత్సరాలు పనిచేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేశారు.ఆయన నాయకత్వంలో గ్రామ ప్రజలకు మంచినీటి నల్లాలు, విద్యుత్ సౌకర్యం, మురికికాలువలు, బ్యాంకు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పోస్ట్ ఆఫీస్, ఉన్ని సంఘం, చేనేత పారిశ్రామిక సంఘం ఏర్పాటు చేసి అనేక చేనేత కార్మికులకు ఉపాధి కల్పించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చిన వెంగళ హనుమయ్యను స్మరిస్తూ నేటితరం ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతోంది.నేడు ఆయన 100వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక కథనం.

# ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సర్పంచ్,ఉప సర్పంచ్







**దేవరకొండ మార్చి 15. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో ఆదివారం నాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వర్కాల బాల నారాయణ,ఉప సర్పంచ్ బద్దెల బాలలింగయ్య ఆధ్వర్యంలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యత 10 వ వార్డు సభ్యులు పాలే రాజు చేపట్టారు.అనంతరం సర్పంచ్ బాల నారాయణ మాట్లాడుతూ మారు మూల గ్రామీణ ప్రాంతమైన మా ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడకుండా శుద్ధి చేసి ప్రజలకు తాగునీరు అందించడంలో ఆర్ ఓ ప్లాంట్ ఉపయోగపడుతుంది అని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ లకు ఏఎన్ ఎం చంద్రకళ వైద్య పరిక్షలు నిర్వహించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, సర్పంచ్ ఉపసర్పంచ్ మల్టీ పర్పస్ వర్కర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు జ్యోతి రవి, బాలమ్మ, దామోదర్,పాలె రాజు , గ్రామస్తులు పులిజాల శ్రీనివాసులు , మహిళలు పాల్గొన్నారు.

# దుందుభి వాగు కు వెళ్లే రహదారి పక్కన చెట్లు తొలగింపు





**దేవరకొండ మార్చి 15.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో దుందుభి వాగు కు వెళ్లే రహదారి పక్కన ఉన్న కంపచెట్ల తొలగింపు ప్రక్రియ సర్పంచ్ వర్కాల బాల నారాయణ ,ఉప సర్పంచ్ బద్దెల బాల లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సిద్ధాపురం గ్రామానికి వెళ్లాలి అంటే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఊరు గుబురులాగా చెట్లు అల్లుకొని పొయ్యాయి అని బాట సారులకు భయానక వాతావరణం నెలకొంది అని దుందుభి వాగు పరవళ్లు తొక్కుతున్న సుందర దృశ్యాలను పర్యాటకులకు కనువిందు చేసేలా ఉన్న మా ప్రాంతం అందరూ చూసేలా ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ వార్డు సభ్యులు వరికుప్పల జ్యోతి రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు నూతన తహశీల్దార్ గా ముంతాజ్ బేగం



**కొత్తూరు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల నూతన తహశీల్దార్‌గా ఎస్‌కే ముంతాజ్ బేగం నియమితులయ్యారు.ఆమె ఇంతకుముందు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహించారు. బదిలీపై కొత్తూరుకు వచ్చి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.ప్రస్తుతం ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందడంతో కొత్తూరుకు ముంతాజ్ బేగం నియామకం జరిగింది.

# బండి వెంకటరెడ్డికి తాలూకా పగ్గాలు



**పాన్గల్ మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** ఆదివారం కొల్లాపూర్ తాలూకా పరిధిలో రెడ్డి సేవా సమితి కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తాలూకా అధ్యక్షుడిగా బండి వెంకటరెడ్డిని నియమించారు. ఉపాధ్యక్షులుగా గాదెల సుధారాణి, తలకంటి అచ్యుతారెడ్డి, బీరం భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగిరెడ్డి బుచ్చారెడ్డి, సహాయ కార్యదర్శులుగా కేశిరెడ్డి వెంకటరమణారెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా గోవిందు జగదీశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గంగుల దామోదర్ రెడ్డిని నియమించారు. తాలూకా నలుమూలల నుంచి రెడ్డి సోదరులు సమావేశంలోపాల్గొని ఉత్సాహంగా ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన రెడ్డి సోదరులకు, అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఉద్యోగి వెంకట్ రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి నెల ఒక సమావేశం నిర్వహించి రెడ్డి సోదరుల సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం ఉమ్మడి పాలమూరు జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎద్దుల ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగినట్లు తెలిపారు.

# బీజేపీ మండల శిక్షణ శిబిరాలు నిర్వహణ



**వనపర్తి మార్చి 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి శివారు ప్రైవేటు మండపంలో బీజేపీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం, వనపర్తి రూరల్, గోపాల్పేట మండలాల శిక్షణ శిబిరాలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన ఈ శిబిరాలు 24 గంటల పాటు కొనసాగాయి. కార్యక్రమాన్ని బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుమిత్రమ్మ, ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు బీజేపీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సైద్ధాంతిక భూమిక, బీజేపీ చరిత్ర వికాసం, పార్టీ కార్యపద్ధతి వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆదివారం ఉదయం ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి శిక్షణ శిబిరాలు నిర్వహించడం పార్టీ సంప్రదాయమని తెలిపారు. పార్టీ విస్తరణ, పోలింగ్ బూత్ స్థాయి కార్యకలాపాలు, సోషల్ మీడియా, నమో యాప్, కేంద్ర ప్రభుత్వ విజయాలపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్. లోకనాథ్ రెడ్డి, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, బి. శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన న్యాయవాది మహేష్ కుమార్ కు శుభాకాంక్షలు

రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




**కడ్తాల్, మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )** తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాది మహేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పలువురు ఆమనగల్ బార్ కౌన్సిల్ సభ్యులతో మహేష్ కుమార్ ను హైదరాబాద్ ఆయన నివాసంలో కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, న్యాయ వృత్తి అభివృద్ధి కోసం మహేష్ కుమార్ కృషి వెలకట్టలేనిదని అన్నారు. న్యాయ వృత్తిలో ఆయనకు ఉన్న అనుభవం, సేవా దృక్పథం వల్లే ఈ పదవికి ఎన్నికయ్యారని అన్నారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడానికి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని మహేష్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ కౌన్సిల్ సభ్యులు మిర్యాణం సంతోష్, కారుకొండ మహేశ్వర్,గునవరం శివశంకర్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమారులో రూ.21 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**కొల్లాపూర్, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దమారు గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "గ్రామాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం ప్రభుత్వ సంకల్పం. అంతర్గత రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం




**వెల్దండ, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం చలివేంద్రంను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మాట్లాడుతూ, "మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు గోసుల కొండయ్య, గుద్దటి కిష్టల్, ముదిగొండ కవిత రమేష్, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, సిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తమ చారి, రంగనాథం, మల్లీశ్వరి, మారేపల్లి శ్రీను, మసిగుండ్ల వెంకటేష్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ క్యాషరపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, మట్ట నిరంజన్ గౌడ్, మట్ట శేఖర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, ఈదులపల్లి శ్రీను, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు



**మంచాల, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యుడు ఇమ్రాన్ ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ యూసుబ్ అలీ సలామ్, మాజీ సర్పంచ్ ఆనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, పంబాల శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగరాజ్, కొల్లోజు విశ్వనాథ్ చారి, మైనారిటీ నాయకులు గాల్లేబ్, జహంగీర్, ఎండీ హమీద్, ఎండీ రఫిక్, సర్వర్, ఖలీల్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం సోదరులు భారీ ఎత్తున హాజరై మత సామరస్యానికి ప్రతీకగా ఈ ఇఫ్తార్ విందును విజయవంతం చేశారు.

# ఎదిగిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉంది

-గంగసాని శ్రీనివాసరెడ్డి



**వనపర్తి మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో 2005--06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు గంగసాని శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఎదగడం ఎంతో గర్వంగా ఉందన్నారు. సాఫ్ట్వేర్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, విద్యా రంగాలతో పాటు ఇతర రంగాల్లోనూ వారు ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, మంచి భవిష్యత్తు కోసం అప్పట్లో ఉపాధ్యాయులు చూపిన కఠినత్వం నేడు వారి విజయాలకు పునాది అయిందని అన్నారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు బాలస్వామి, కొండన్న, చంద్రశేఖర్ రెడ్డి, నిరంజన్ యాదవ్, నరసింహ, వెంకట్ రాములు, సురేష్, ప్రేమ్ సాగర్, జహంగీర్ పాషా, రాజేందర్ రెడ్డి, గీత, సుధారాణి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల వ్యవస్థాపకులు శ్రీనివాసరెడ్డి సహా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

# న్యూ పీపుల్స్ ఆస్పత్రి ప్రారంభం




**వెల్దండ, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో న్యూ పీపుల్స్ ఆస్పత్రిను స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మాట్లాడుతూ, "మండలంలో వైద్య సేవలు మెరుగ్గా అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడడం అత్యంత అవసరం. ఈ ఆస్పత్రి ద్వారా ప్రజలకు సమగ్ర వైద్య సౌకర్యాలు అందుతాయి" అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, వార్డు సభ్యులు పురుషోత్తమ చారి, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్, రంగనాథం, మల్లీశ్వరి, రేవల్లి మానస రాజు, నాయకులు ద్యాప వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ క్యాషరాపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్‌నెస్ ధ్యానం

-- మనసుకు ప్రశాంతత



**నల్లగొండ, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పానగల్‌లోని హార్ట్ ఫుల్‌నెస్ సెంటర్ 20వ వార్షికోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సామూహిక ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, "హార్ట్ ఫుల్‌నెస్ ధ్యానం భారతదేశంలో ప్రారంభమైన ఆధ్యాత్మిక సాధన పద్ధతి. ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతోంది. హృదయంపై దృష్టి పెట్టి మనసును ప్రశాంతంగా ఉంచే ఈ ధ్యానం ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆలకుంట్ల నాగరాజు, జిల్లా కోఆర్డినేటర్లు సతీష్, రమేష్, సెంట్రల్ కోఆర్డినేటర్ శ్రీ రామదాసు వెంకటాచారి, ఆశ్రమ ఇన్‌చార్జి మున్నా, రామచంద్రారెడ్డి, జానారెడ్డి, చైతన్య, మండల విద్యాధికారి అరుంధతి, పూర్వ సెంటర్ కోఆర్డినేటర్ జి. లక్ష్మీనారాయణ, పూర్వ జోనల్ కోఆర్డినేటర్ గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిక నాణ్యత రసాయనిక రహిత ఆహార ధాన్యాలు అందించడమే లక్ష్యం



**నల్లగొండ ,మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అన్నదాత రైతు సహకార సంఘం రైతు నుండి వినియోగదారునికి నేరుగా ఉపయోగపడుతుంది. తద్వారా రైతులకు వారి ఉత్పత్తులకు మెరుగైన ధరలను అందించడంతో పాటు వినియోగదారులకు అధిక–నాణ్యత, రసాయన రహిత ఆహార ధాన్యాలను అందించడం లక్ష్యంగా నిర్వహిస్తుందని అన్నదాత రైతుల సహకార సంఘం ద్వారా సేంద్రీయ ఉత్పత్తుల కేంద్రన్ని మదర్ థెరిసా గ్రామీణాభివృద్ధి సంస్థ నార్కట్పల్లి వారి సహకారంతో ఫాదర్ జూలియన్ పోలిశెట్టి డైరెక్టర్,నల్లగొండ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మరియు ఎం ఈఓ ప్రమీల,అన్నదాత రైతు ఉత్పత్తుల మరియు మార్కెటింగ్ సేవల పరస్పర సహాయక సహకార సంఘం చందనపల్లి సొసైటీ అధ్యక్షులు గాదరాం రెడ్డి సెక్రెటరీ బండ కరుణాకర్ డై డైరెక్టర్లు గాదె రాజశేఖర్ రెడ్డి సోమిడి జగన్నాథ రెడ్డి, బండ చిన్నపిచ్చి రెడ్డి, రైతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లుర్దు రాజ్ , మాదాను జోసెఫ్,కుశలవ రెడ్డి , నల్లగొండ పట్టణం ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి


సంస్కృత కార్యక్రమంలో విద్యార్థులు

**ఎలిగేడు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. వారిని సమగ్రంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలదే" అని ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఎస్సై మధుకర్, ఎంఈఓ నరేంద్ర చారి పేర్కొన్నారు.ఎలిగేడు మండల కేంద్రంలోని ఆర్వీ పాఠశాల 3వ వార్షికోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు మరింత కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచ్ ముంజం నరేశ్, పాఠశాల కరస్పాండెంట్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాండూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కోట మురళీకృష్ణ




**తాండూరు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తాండూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కోట మురళీకృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం తాండూరులో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో 2026--28 సంవత్సరానికి సంఘం పదవుల కోసం పోటీ జరిగింది.అధ్యక్ష పదవికి కోట మురళీకృష్ణ, కోడూరు వినోద్‌కుమార్ ప్యానెల్లు పోటీ పడగా, మురళీకృష్ణ విజయం సాధించారు. కోట మురళీకృష్ణ ప్యానెల్‌లో ప్రధాన కార్యదర్శిగా కోట్రిక కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా గుబ్బ యాదయ్య గెలుపొందారు.కోడూరు వినోద్‌కుమార్ ప్యానెల్‌లో సహాయ కార్యదర్శిగా గుముడాల గౌరీశంకర్, కోశాధికారిగా అయిత విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు.

# దేవరకొండలో ఘోర రోడ్డు ప్రమాదం

-- నలుగురు మృతి



**దేవరకొండ, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం దేవత్‌పల్లి గేట్ వద్ద ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన వారిని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. స్వల్ప గాయాలైన వారిని దేవరకొండ ఆసుపత్రికి తరలించారు.మృతుల్లో ఇద్దరు వేరే రాష్ట్రానికి చెందినవారు కాగా, మరో ఇద్దరు స్థానిక తండాలకు చెందినవారని గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మైసిగండిలో పంచాయితీ కార్మికులకు సన్మానం




**కడ్తాల్, మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )**
కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మైసిగండి గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ జటావత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ హిరాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు.బుజ్జి, యమున, సుమన్,రాజు,శారద, బన్సీ, మాజీ వార్డు సభ్యులు తులసిరామ్ నాయక్, గ్రామ కార్యదర్శి జంగయ్య, సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలంలో పంచాయతీ కార్మికులకు సన్మానం




**ఎలిగేడు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆదివారం పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని కార్మికుల సేవలను ప్రశంసించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పంచాయతీ సిబ్బంది కృషి కీలకమని పేర్కొన్నారు.

# ఊరంతా వైభవంగా పోచమ్మ బోనాలు


పోచమ్మ తల్లికి బోనం చెల్లించుకుంటున్నా సర్పంచ్ గోపు రజిత లక్ష్మారెడ్డి.

**ఎలిగేడు, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని బుర్హాన్మియాపేటలో సర్పంచ్ గోపు రజిత--లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని, బైండ్లపూజారుల మంత్రోచ్చారణలతో, డప్పు చప్పుళ్ల నడుమ ఊరంతా ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి తరలివెళ్లారు. ఆలయ ప్రాంగణంలో టెంకాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు.అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని భక్తి--ఆనందాలతో బోనాలను సమర్పించారు.

## లా కోర్సు లో అశోక్
# యాదవ్ కీ డాక్టరేట్

**దేవరకొండ మార్చి 15.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకులు. మన అశోక్ యాదవ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించడం జరిగింది తెలంగాణలో భారీ ప్రాజెక్టులకు భూసేకరణ న్యాయపరమైనటువంటి సమస్యలు అనే అంశంపై ప్రిన్సిపల్ అండ్ రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ బి ద్వారకనాథ్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు తను సమర్పించిన తీసిస్ తో సంతృప్తి చెందిన అనంతరం మార్చి మొదటి వారంలో డాక్టరేట్ ప్రకటించడం జరిగింది 2008 లో రాష్ట్ర స్థాయి లో 94వ ర్యాంక్ ద్వారా ప్రవేశం పొంది 2013 లో ఎల్.ఎల్.బి.ఐదు సంవత్సరాల కోర్సు ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాలలో కంప్లీట్ చేశారు. తదనంతరం 2014 నుంచి 2016 వరకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు అనే అంశంపై తన యొక్క ఎల్ఎల్ఎం.ను పూర్తిచేసి. 2018 నుంచి నేటి వరకు తన యొక్క పిహెచ్డిని పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ యాదవ్ ని ఉస్మానియా



యూనివర్సిటీ న్యాయ కళాశాల ,డీన్ అండ్ హేడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, సీనియర్ ప్రొఫెసర్ లాసెట్ కన్వీనర్ డాక్టర్ బి విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంప్రసాద్.డాక్టర్ రాధిక యాదవ్, డాక్టర్ అపర్ణ,డాక్టర్ అనురాధ. మరియు సహచర పరిశోధకులు,విద్యార్థి నాయకులు, అభినందనలు తెలియజేశారు.సీమర్ల అశోక్ యాదవ్ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలానికి చెందినటువంటి వ్యక్తి తను మన ప్రాంతానికి చెందడం గర్వకారణం ఇతను ప్రస్తుతం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

# ఇఫ్తార్ విందు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

-రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు .
-ఎమ్మెల్యే నేనావత్ నేనావత్ బాలు నాయక్.





**దేవరకొండ మార్చి 15. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** రంజాన్ పండుగ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని డిండి క్రాస్ రోడ్,మక్కా మజ్జిద్ లో ముస్లిం మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనాలు నిర్వహించి, అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని, గంగా,జమున, తహజీప్ కు ప్రతిరూపంగా మారుతాయని ఎమ్మెల్యే అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో నియమ నిష్ఠతో ప్రత్యేక ప్రార్థనలతో ముస్లిం సోదరులు ఉపవాసాలు పాటిస్తున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రంజాన్ పండుగ ప్రతి ముస్లిం ఇంట్లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తాహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు,ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాలకు దిక్సూచి కాన్షీరాం

- వంకేశ్వరం రమేష్




**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు కాన్షీరాం దిక్సూచి అని బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ రంగారెడ్డి జిల్లా నాయకులు వంకేశ్వరం రమేష్ కొనియాడారు. డాక్టర్ విశారదన్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ (బీఎస్పీ) పార్టీ వ్యవస్థాపకులు, బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమకారుడు కాన్షీరాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. 15 శాతం ఉన్న అగ్రకులాలే దేశంలోని భూమి, సంపద, రాజకీయ అధికారాలను అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఈ దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ అడుగుజాడల్లో కాన్షీరాం ముందుకు సాగారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ మండలాల బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ ప్రవీణ్, జె. యాదగిరి వి. శేఖర్, జె. సురేష్ కడ్తాల్ మండల మండల అధ్యక్షులు హరి దేవ్ మాడుగుల మండల అధ్యక్షులు పోలే శివ, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారం గ్రామంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం

**యాచారం, మార్చి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-- ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం మేడిపల్లి నక్కర్త గ్రామంలో పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించి, అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ శ్రమిస్తూ, తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేస్తున్నారు. వారి ఆరోగ్య భద్రతను కాపాడడం పంచాయతీ బాధ్యత. అవసరమైన రక్షణ సామాగ్రి, వైద్య సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, వార్డు సభ్యులు అడాల శ్రీకాంత్, ముచ్చర్ల మాధవి, నల్లోళ్ల మమత, ఎరుకలి జ్యోతి, బూరే కలమ్మ, కలకొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తా..

**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజలకు ఎలాంటి ఇబ్బంది. లేకుండా పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు కార్యక్రమాలు చేపట్టినట్లు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ తెలిపారు. ఆదివారం



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మురికి కాలవలు శుభ్రపర్చే పనులను తాత్కాలింగా పరిష్కారం చేస్తున్నామన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని, వార్డు పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ గోలీ శ్రీనివాసులు, వెంకటేష్, సాయి తదితరులు ఉన్నారు.

# చల్లగా.. తాగాల్సిందే..

-అందరి నోటా శీతల పానియాలు
- నానాటికీ పెరుగుతున్న ఎండ
- ఉపశమనం కోసం పండ్ల రసాలపై మక్కువ





**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత వారం రోజులుగా భానుడు ఉగ్రరూపం చూపిస్తున్నాడు. ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు పట్టణ వాసులు నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో ఎండలో వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారు దాహం తీర్చుకునేందుకు ఆరాటపడుతున్నారు. ఎండ వల్ల అధికంగా జ్యూస్, కొబ్బరినీళ్లు తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నలుగురు మిత్రులు కలిసిన సమయంలో జ్యూస్ పాయింట్స్ కు వెళ్లి పలు రకాల పండ్ల రసాలను తాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

**కొబ్బరి నీళ్లకు మంచి గిరాకీ**

వేసవికాలంలో కొబ్బరి నీళ్లకు గిరాకీ అంతా ఇంతా కాదు. అనారోగ్యంతో ఉన్న వారి నుంచి మొదలుకుంటే ఆరోగ్యంగా ఉన్న వారు కూడా ఎండల్లో తిరిగారంటే వెంటనే చల్లని నీళ్ళు తాగాలని ఆశపడుతుంటారు. పట్టణంలో వేసవికాలంలో రోడ్లవెంట కుప్పలు తెప్పలుగా కొబ్బరిబొండాల వ్యాపారాలు సాగుతుంటాయి.

**రకాల ఆధారంగా ధరలు**

ఒక్కొక్క జ్యూస్ ను బట్టి ధరలు ఉంటున్నాయి. ప్రారంభ ధర రూ.40 నుంచి మొదలుకుంటే సుమారు రూ.150 వరకు కూడా ధరలు ఉంటున్నాయి. ధర కంటే వినియోగదారులు వారి అభిరుచులకు అనుగుణంగా జ్యూస్ లను తాగుతున్నారు.

# సూచిక బోర్డుల ఏర్పాటు




**ఆమనగల్లు, మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి పంచాయతీ గౌరారం గేట్ వద్ద పలు గ్రామాలకు వెళ్లే దారులను సూచించే నేమ్ బోర్డులను సర్పంచ్ నరేందర్ రెడ్డి ఆదివారం ఏర్పాటు చేయించారు. సూచిక బోర్డులు లేక వాహనదారులు, కొత్తవారు దారి తెలియక ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించి ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. దారి చూపే బోర్డులు ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాటలకే పరిమితం కాని చేతల్లో చూపించే నాయకుడు అనే పేరును సార్థకం చేస్తూ ప్రజల ప్రాణ భద్రతే తన రాజకీయ ధ్యేయమని స్పష్టం చేశారు. సూచిక బోర్డు లేక ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడం ఆయన ప్రజా సేవా తపనకు నిదర్శనం. ప్రజా సమస్యలపై క్షణాల్లో స్పందించి, పరిష్కారాన్ని నేలమీద చూపించే నాయకత్వం ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. సర్పంచ్ నరేందర్ రెడ్డి చొరవతో ఆకుతోట పల్లి గ్రామంలో భద్రతా చర్యలకు కొత్త దిశ లభించిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన కౌన్సిలర్

**ఆమనగల్లు మార్చి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి తాండకు చెందిన సభావత్ గన్యా నాయక్ కుమార్తె వివాహం ఆదివారం మాల్ ఓ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకలకు 10వ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో శ్రీధర్ నాయక్, బాలు నాయక్, తెర మల్లేష్, రవి మధు సుధాన్ రెడ్డి, శ్రీను, నరేందర్, మోహన్, రాజేష్ తదితరులు ఉన్నారు.



# చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కళాకారులది కీలక పాత్ర

**-ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు మరియు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**







**హన్మకొండ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సంస్కృతిని,చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కళాకారులది కీలక పాత్ర అని ఈగ మల్లేశం అన్నారు. హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మ శ్రీ డాక్టర్ నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాంగణంలో జె.బి కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో 26 వ ఉగాది పురస్కారాలు - 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు మరియు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ సమాజంలో చైతన్యాన్ని,వినోదాన్ని,సంస్కృతీ, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేయడంలో కళాకారుల కృషి అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఈగ మల్లేశం ను మెమెంటో తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జెబి ఆర్ట్స్ క్రియేషన్స్ అధ్యక్షులు జడల శివ, జడల హరిత, గాడిపల్లి హరిబాబు తదితరులు మరియు అధిక సంఖ్యలో కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# అస్సాంలో మూడోసారి సీఎం పదవి చేపట్టేందుకు హిమాంత తహతహ..!



**న్యూఢిల్లీ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అస్సాం లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఆ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎన్నికల సందడి మొదలైంది. అస్సాంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. 2021 ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధించింది.సీఎం హిమాంత బిశ్వశర్మ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మొత్తం 126 స్థానాల నుంచి 75 స్థానాలను గెలుచుకుని రెండోసారి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా విజయం సాధించి వరుసగా మూడో సారి సీఎం పదవి చేపట్టాలని హిమాంత బిశ్వశర్మ తహతహలాడుతున్నారు. ఇదిలావుంటే ఈ ఎన్నికల కోసం బీజేపీ మార్చి 16 లేదా 17వ తేదీన ఒకేసారి అందరు అభ్యర్థుల పేర్లను ప్రకటించబోతోంది. ఈ విషయాన్ని హిమాంత బిశ్వశర్మ ఇటీవల ప్రకటించారు.

# అణ్వస్త్రాలు ప్రయోగించే రాకెట్ లాంచర్లు పరీక్షించిన ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉత్తరకొరియా మరో అత్యాధునిక ఆయుధాన్ని పరీక్షించింది. 600 ఎంఎం క్యాలిబర్ కలిగిన 12 మల్టీపుల్ రాకెట్ లాంచర్లను పరీక్షించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది. ఈ వారం అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడంతో ఉత్తర కొరియా వరుసగా ఆయుధాలను పరీక్షిస్తోంది. దాదాపు 420 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను అంతం చేసేలా ఈ రాకెట్ లాంచర్లను నిర్మించినట్టు ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు టాక్టికల్ న్యూక్లియర్ వెపన్స్ శక్తిపై ఓ అవగాహన కోసం దీన్ని పరీక్షించినట్టు తెలిపింది. ఈ పరీక్షలను ఉత్తర కొరియా అధినేత కిమ్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయనతో పాటు దేశ వారసురాలిగా భావిస్తున్న కిమ్ జుయే కూడా ఉన్నారు. ఈ పరీక్షల్లో 364 కిలోమీటర్ల దూరంలో ఓ ద్వీపంలోని లక్ష్యంపై గురిపెట్టినట్టు ఆ పత్రిక వెల్లడించింది. శనివారం ఉత్తర కొరియా ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపం నుంచి సముద్రంలోకి పరీక్షించింది.

# లొంగిపోయిన 11మంది మావోయిస్టులు



**భువనేశ్వర్ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఒడిశాలోని కలహండి జిల్లాలో ఆదివారం 11మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో డివిజనల్ కమిటీ సభ్యుడు (డిసిఎం) నకుల్ కూడా ఉన్నారని, అతనిపై రూ.22లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన 10మంది మావోయిస్టులు నిషేధిత సిపిఐ (మావోయిస్ట్)లోని (బన్సధార, ఘుమ్సర్, నాగావళి) బిజిఎన్ విభాగానికి చెందినవారని అన్నారు. వారిలో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు కాగా, మరో ఐదుగురు పార్టీ కేడర్స్ అని, వారిపై మొత్తంగా రూ.63.25లక్షల రివార్డు ఉందని కలహండి డిజిపి వై.బి. కురానియా తెలిపారు. ఎకె47 రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, నాలుగు సెల్ఫ్-లోడెడ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్), నాలుగు సింగిల్ షాట్ ఆయుధాలు, 12-బోర్ గన్‌తో పాటు పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేశారని అన్నారు. డిసిఎం నకుల్ మహారాష్ట్రకు చెందినవారుకాగా, మిగిలిన వారు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని చెప్పారు.

# ఎన్నికల తాయిలాలు ప్రకటించిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కతా మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీల ప్రకటనకు ముందు.. బెంగాల్ ప్రభుత్వం ఎన్నికల తాయిలాలు ప్రకటించింది. వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత నేటి సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తనా నిబంధనావళి (ఎంసిసి) అమల్లోకి రానుంది. దీంతో మమతా ప్రభుత్వం సరిగ్గా గంట ముందుగా ప్రకటన విడుదల చేశారు. డిఎపై మమతా ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య జరిగిన ఘర్షణ సుప్రీంకోర్టుకు కూడా చేరిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డిఎ చెల్లించాలని, బకాయిలు కూడా ఇవ్వాలని ఉద్యోగులు మొదట కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును రాష్ట్ర పరిపాలనా ట్రిబ్యునల్ (ఎస్ఎటి), కోల్‌కతా హైకోర్టు ద్వారా సుప్రీంకోర్టుకు వెళ్లింది. గతేడాది మే నెలలో, బెంగాల్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో 25 శాతంచెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఆర్థిక సంక్షోభం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు వారాల గడువులోగా డిఎ చెల్లించలేకపోయింది. మరో ఆరు నెలల గడువు కోరింది. సెప్టెంబర్‌లో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవి..

# టీవీకేకు 80 సీట్లు ఆఫర్ చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తమిళనాడులో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. కొత్తగా టీవీకే పార్టీ పెట్టిన స్టార్ హీరో విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఇరుపార్టీలకు సంబంధించిన విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. బీజేపీ, టీవీకే పార్టీల మధ్య పొత్తుల విషయంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు తుదిదశలో ఉన్నాయి.బీజేపీ, టీవీకే కలిస్తే ఎన్డీయే కూటమిగా తమిళనాడులో పోటీ చేస్తారు. ప్రస్తుతం ఉన్న ప్రతిపాదనల ప్రకారం టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమైంది. అలాగే విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని కూడా ఇస్తామన్నారు. కానీ, విజయ్ మాత్రం ముఖ్యమంత్రి పీఠంపై గురి పెట్టారు. ఇదే ఈ చర్చల్లో కీలకంగా మారింది. మరోవైపు ఈ చర్చలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ తీసుకున్నారనే ప్రచారం జరిగింది. కానీ, ఈ అంశంలో పవన్ వైపు నుంచి ఎలాంటి స్పష్టతా లేదు. తమిళనాడులో విజయ్‌కు మంచి ఫ్యాన్ బేస్ ఉంది. మాస్ ఫాలోయింగ్ ఉన్న ఇలాంటి నటుడి మద్దతు దొరికితే తమకు కలిసొస్తుందని బీజేపీ భావిస్తోంది. రెండు శాతం ఓట్లు తమిళనాడు రాజకీయాల్ని మార్చగలవని బీజేపీ భావిస్తోంది. అందుకే విజయ్ తమతో తోడైతే ఆ రెండు శాతం ఓట్లు తమవైపు మళ్లుతాయని బీజేపీ అంచనా.అయితే, బీజేపీతో చేరితే తమ విశ్వసనీయత దెబ్బతింటుందని టీవీకేకు చెందిన కొందరు నేతలు భావిస్తున్నారు. విజయ్ సొంత ఇమేజ్‌ను కోరుకుంటున్నాడని, తమ పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉండాలని అక్కడి నేతలు అంటున్నారు. అయితే, టీవీకేతో పొత్తు అంశం త్వరలోనే తేలనుంది. ఇక తమిళనాడు సహా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ నేడు విడుదల కానుంది.

# గ్రామాభివృద్ధిలో కార్మికుల సేవలు అమూల్యమైనవి : సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్




**యాచారం ,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ అన్నారు. ఆదివారం యాచారం మండల తాటిపర్తి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం నిర్వహించారు. పంచాయతీ సిబ్బందిని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. వారి కృషిని గుర్తించి సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కార్మికుల కనీస అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిత్యవసర సరుకులు, సబ్బులు, వంటి నూనె తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై ముగ్గురు

# సామూహిక లైంగిక దాడి



**న్యూఢిల్లీ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశ రాజధాని ఢిల్లీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నగర కేంద్రంలో నడుచుకుంటూ వెళ్తున్న మైనర్ బాలికను ముగ్గురు యువకులు కారులో బలవంతంగా ఎక్కించుకుని నిర్మానుష్య గోదాంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. స్పృహలోకి వచ్చాక ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదుతో పోక్సో చట్టం, ఐపీసీ సెక్షన్ 376ఉ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, బాధితురాలి ఆధారాలతో నిందితుల కోసం గాలిస్తున్నారు.